ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 30.06.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ లో ఏరోస్పేస్, రక్షణ రంగ ఉత్పత్తుల తయారీకి తెలంగాణ ఒక ప్రధాన కేంద్రంగా ఆవిర్భవించిందని నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

2. రాష్ట్ర రైతులకు పంట పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా వానాకాలం సీజన్ నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సాయంత్రం శిల్పకళా వేదికలో విడుదల చేస్తారు.

3. సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆరోపించడం అవగాహన లేమికి నిదర్శనమని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు.

4. రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

ఏరో స్పేస్-ఉత్తమ్ కుమార్

భారత్ లో ఏరోస్పేస్ , రక్షణ రంగ ఉత్పత్తుల తయారీకి తెలంగాణ ఒక ప్రధాన కేంద్రంగా ఆవిర్భవించిందని రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రత్యేక పారిశ్రామిక పార్కులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల విస్తృత నెట్‌వర్క్ ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా , తెలంగాణ ఇంజనీరింగ్‌కు ఒక కీలక కేంద్రంగా నిలిచిందన్నారు. హైదరాబాద్ లోని HICCలో ఏరోమార్ట్ హైదరాబాద్ –2026ను మంత్రి ఈరోజు ప్రారంభించారు. వైమానిక, రక్షణ రంగాలకు సంబంధించిన ఈ అంతర్జాతీయ వ్యాపార సదస్సులో భాగంగా

వివిధ దేశాలకు సంబంధించిన కంపెనీల ప్రదర్శన స్టాళ్లను కూడా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

బైట్- ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఈ కార్యక్రమంలో BCI ఏరోస్పేస్ CEO స్టెఫాన్-పియర్ కాస్టెట్, నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యులు డాక్టర్ సతీష్ రెడ్డి, తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తో పాటు ఇటలీ కౌన్సిల్ జనరల్, ఫ్రాన్స్ కౌన్సిల్ జనరల్ కూడా పాల్గొన్నారు. ఈ మూడు రోజుల సదస్సుకు 25 దేశాల నుంచి 400 పైచిలుకు సంస్థల తరఫున 12 వందల మంది అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొంటారు. సదస్సులో 10 వేలకు పైగా ముందస్తు B2B వ్యాపార సమావేశాలు నిర్వహిస్తారు. బోయింగ్, ఎయిర్ బస్, లాక్ హీడ్ మార్టిన్, జీఈ ఏరో స్పేస్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో పాటు భారతీయ MSMEలు పాల్గొంటున్న ఈ సదస్సు.. భారత్‌ను ప్రపంచ వైమానిక తయారీ కేంద్రంగా నిలిపే లక్ష్యంతో జరుగుతోంది.

(GS/RNU/HYD)

రైతు భరోసా

రాష్ట్ర రైతులకు పంట పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా వానాకాలం సీజన్ నిధులను ప్రభుత్వం ఈ రోజు విడుదల చేస్తుంది. తొలి విడత కింద రెండు ఎకరాల వరకు భూమి ఉన్న 41.37 లక్షల మంది రైతుల ఖాతాల్లో సుమారు 2 వేల 482 కోట్ల రూపాయల నిధులు జమ కానున్నాయి. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఈ సాయంత్రం జరిగే రైతు భరోసా పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీట నొక్కి నిధులు విడుదల చేస్తారు. ఖమ్మం జిల్లా, మధిరలో ఈ కార్యక్రమం నిర్వహించాల్సి ఉన్నప్పటికీ , అక్కడ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సభ రద్దయింది. దీంతో ప్రభుత్వం వేదికను హైదరాబాద్ కు మార్చింది.

పీటీసీ, హైదరాబాద్

**బీజేపీ-నితిస్ నబిస్**

దేశ వ్యాప్తంగా దారిద్ర రేఖన దిగువ ఉన్న 25 కోట్ల మంది ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేయూతను అందించిందని , దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ అన్నారు. అనేక రాష్ట్రాల్లో అవినీతికి, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ పార్టీ పని చేస్తోందని చెప్పారు. మేడ్చల్ మల్కాజ్ గిరి ఘట్ కే సర్ లో జరుగు బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నితిన్ నబిన్ మాట్లాడారు. తెలంగాణలో మూసి రివర్ ఫ్రంట్ పేరుతో పేదలను ఇబ్బంది పెడుతూ ప్రజాధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు.

బైట్ ... నితిన్ నబిన్

రాష్ట్రంలో కాంగ్రెస్ , బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీల ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్ డీకే అరుణ , డాక్టర్ కే లక్ష్మణ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు పలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పిటిసి, మేడ్చల్ మల్కాజిగిరి

కోమటి రెడ్డి-రోడ్లు

హ్యామ్ రోడ్లతో పాటు ప్రతిపాదిత రహదారుల నిర్మాణంతో రాష్ట్ర రూపురేఖలు మారిపోతాయని , అందుకే తమ ప్రభుత్వం విద్య , వ్యవసాయంతో పాటు రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్లాన్, నాన్ ప్లాన్ కింద 7 వేల 110 కోట్ల నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులు చేపట్టినట్టు వెల్లడించారు. హైదరాబాద్-విజయవాడ రహదారి విస్తరణ తో పాటు సుమారు 11 వేల కోట్లతో చేపట్టనున్న ప్రతిష్టాత్మక రీజనల్ రింగ్ రోడ్డు పనులకు సైతం టెండర్లు పిలిచినట్లు

మంత్రి స్పష్టం చేశారు. వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా నల్లమల అటవీ ప్రాంతం గుండా నిర్మించ తలపెట్టిన మన్ననూరు-శ్రీశైలం 52 కిలో మీటర్ల ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ నిర్మాణానికి మూడు నెలల్లో డీపీఆర్ ఖరారవుతుందన్నారు. క్యాబినెట్ ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభిస్తామని వివరించారు.

పీటీసీ, నల్లగొండ

పొన్నం ప్రభాకర్-ఎరువులు

రాష్ట్ర రైతాంగానికి సరిపడా ఎరువుల కోటాను కేటాయించేలా బీజేపీ ఎంపీలు కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. రైతులకు సన్న వడ్ల బోనస్ , ఎరువులు, విత్తనాలు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చూస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచే రైతుల ఖాతాల్లోకి 'రైతు భరోసా' నిధులను విడుదల చేస్తుందని, ఈ సారి కూడా 9 రోజుల్లోనే రైతు భరోసా పంపిణీ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మంత్రి ఈ ఉదయం స్వయంగా పరిశీలించారు.

డెస్క్

మంత్రి వివేక్-సింగరేణి

సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని రాష్ట్ర కార్మిక , మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజక వర్గం లో పర్యటించిన మంత్రి వివేక్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల లో బొగ్గు అమ్మకాల ద్వారా సింగరేణికి 11 వేల కోట్ల రూపాయలు లాభాలు వచ్చాయని , బొగ్గు మాయమైతే లాభాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. గత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు , బీఆర్ఎస్ నాయకులు సింగరేణి సొమ్ము వాడుకొని కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు.

పీటీసీ, మంచిర్యాల

సిరిసిల్ల కిసాన్ సమ్మాన్ బైట్

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిధులు తనకు వ్యవసాయ అవసరాలకు చాలా ఉపయోగపడ్డాయని రాజన్న సిరిసిల్ల జిల్లా , వేములవాడ రూరల్ మండలం , పోశెట్టిపల్లి గ్రామానికి చెందిన తోట శేఖర్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

బైట్ ... తోట శేఖర్)

పీటీసీ, సిరిసిల్ల

సిరిసిల్ల-సర్

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ-ఎస్ఐఆర్ లో భాగంగా ఓటర్లు ఉన్న ప్రతి ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఎస్ఐఆర్ ప్రక్రియపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ , జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీతో కలిసి సమీక్ష నర్వహించారు.

పీటీసీ, సిరిసిల్ల

నల్లగొండ - సర్

నల్లగొండ జిల్లాలో ఎస్ఐఆర్ ను వేగవంతంగా , పారదర్శకంగా పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలోని నకిరేకల్ నల్గొండ మండలాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు.

పీటీసీ నల్లగొండ

హన్మకొండ -సర్

ఎస్ఐఆర్ లో భాగంగా హనుమకొండ జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పీటీసి, వరంగల్

మహబూబాబాద్ -సర్

మహబూబాబాద్ జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు , పట్టణ ప్రాంతాల్లో నియమించిన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారని ఆమె చెప్పారు.

పిటిసి, మహబూబాబాద్

నిర్మల్-కేజీబీవీ

నిర్మల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులందరికీ మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. నిన్న రాత్రి నిర్మల్ గ్రామీణ మండలం అనంతపేట గ్రామంలో కేజీబీవీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరీక్షించారు.

పిటిసి, నిర్మల్

సిరిసిల్ల-నాఫ్స్ కాబ్

దేశవ్యాప్తంగా రైతాంగంతో పాటు దాదాపు 14 కోట్ల కుటుంబాలు ఏదో ఒక రూపంలో సహకార వ్యవస్థతో ముడిపడి ఉన్నాయని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ నాఫ్స్ కాబ్ ( NAFSCOB) చైర్మన్ కొండూరు రవీందర్ రావు పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని PACS ఆధ్వర్యంలో నిర్వహించిన సహకార వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ గి 122 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల క్రితం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.

పిటిసి, సిరిసిల్ల

వాతావరణం

రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు ములుగు , భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలు, బుధవారం ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది.

డెస్క్

పల్స్ పోలియో-సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం 99.49 శాతం పూర్తయిందని జిల్లా డీఎంహెచ్ వో డాక్టర్ ఏంజెల్లా ఆల్ఫ్రెడ్ తెలిపారు. జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

పీటీసీ, సిరిసిల్ల